

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం, 22 జూన్ 2025
8 పేజీలు

# ఏలూరు జిల్లాలో ఘనంగా యోగాంధ్ర








**జిల్లా వ్యాప్తంగా 5,617 ప్రాంతాలలో 11వ ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ,ఎమ్మెల్యేలు బడేటి, చింతమనేని, నగర మేయర్ షేక్ నూర్జహాన్, జేసీ పి.ధాత్రిరెడ్డి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగానిర్వహిస్తున్న మాసోత్సవాల ను పురస్కరించుకొని శనివారం ఏలూరు సర్ సి ఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ప్రధాన వేదికగా నిర్వహిస్తున్న యోగా కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జడ్పీ చైర్మన్ ఘంట పద్మశ్రీ, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు విచ్చేయగా వీరితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి.విశ్వేశ్వర రావు, ఇడా చైర్మన్ పెద్దిబోయినవాణిశివప్రసాద్,జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో జరుగు తున్న యోగా కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగావిచ్చేసిన. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గౌ.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్లు యోగా విశిష్టత, దైనందిక జీవితం లో యోగా ప్రాముఖ్యత సంబంధిత అంశాలపై చేసిన ప్రసంగాలను వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్,జడ్పీ చైర్మన్ ,ఏలూరు శాసన సభ్యులు, దెందులూరు ఎమ్మెల్యే,మేయర్, జెసి తదితరులు తిలకించారు. అనంతరం యోగా గురువులు యోగా విశిష్టతను వివరిస్తూ.. యోగాసనాల ప్రాముఖ్యతను వివరిస్తూ యోగాను నేర్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు

తరువాయి 2లో..

## యోగా రికార్డులు కూటమి ప్రభుత్వ విజయాలకు సూచికలు




**మంత్రి కొలుసు పార్థసారథి**

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** యోగాడే రికార్డులను నెలకొల్పడం కూటమి ప్రభుత్వంప్రజా భాగస్వామ్యం తో సాధించిన గొప్ప విజయమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.శనివారం విశాఖ సముద్రంలో ముఖ్యమతి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రధాని నరేంద్రమోధీ పాల్గొన్న అంతర్జాతీయయోగాదినోత్సవం కార్యక్రమం లో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధికూడా పాల్గొని యోగా సనాలువేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో యోగాంధ్ర కార్యక్రమం అత్యద్భుతంగా జరిగిందని స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసించడం ముఖ్యమంత్రి కార్య దక్షతకు నిదర్శనమని

తరువాయి 2లో..

## 'పశ్చిమ'లో పండుగ వాతావరణంలో యోగ వేడుకలు

- భీమవరంలో 8 వేల మందితో కనువిందు చేసినయోగ అభ్యా సన
- జిల్లా అంతటా సుమారు 8 లక్షల మందితో 4,835 ప్రదేశాల్లో యోగ నిర్వహణ





**భీమవరం,మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్ పేరెడే గ్రౌండ్స్‌లో వేలాది మంది యోగాభ్యాసనలో పాల్గొనడం పండుగ వాతావరణం తలపించిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం భీమవరం కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించిన యోగకార్యక్రమంలో

తరువాయి 2లో..

## ఏలూరులో పారిశుద్ధ్య పరిస్థితులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు నగరంలోని కాలువలు,నీటివనరులువ్యర్థాలతో కలుషితం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్‌ను ఆదేశించారు. ఏలూరు నగరంలోని పలు ప్రాంతాలలోనికాలువలు, నీటివనరుల వద్ద పారిశుద్ధ్య పరిస్థితులను శనివారం సాయంత్రం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.

తరువాయి 2లో..

## ఇరవై నాలుగు గంటలు చాలు జగన్

**ఎర్రకాల్వపై వంతెన నిర్మాణపనులకు శంకుస్థాపనలో రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ధ్వజం**




**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** అవినీతి కేసులు, ఇసుక దోపిడీ, ఖనిజాలు అమ్మకం, దేశద్రోహం కేసులలో తలమునకులైన వైసీపీ ప్రభుత్వ పాలనకు ప్రజలు స్వస్తి చెప్పి సంవత్సరకాలం అయిందని అటువంటివారు కూటమి ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలు రోడ్డుపై వెళుతుంటే శునకాలు మొరిగిన చందంగా ఉందని

తరువాయి 2లో..

## 'ఏరా బాబు కేంద్ర మంత్రివి నీవు మాట్లాడే బాష మార్చుకో..

**వర్మది కౌన్సిలర్ స్థాయి - నేను ఏడు పర్యాయాలు ఎన్నికలు చేసాను ఎమ్మెల్యే బొలిశెట్టి, కేంద్రమంత్రి వర్మలపై ఘాటైన వ్యాఖ్యలు చేసిన మాజీ ఉప ముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణ**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:**మాజీ ఉప ముఖ్య మంత్రి కొట్టు సత్య నారాయణ కేంద్రమంత్రి శ్రీనివాస్‌వర్మపైన, తాడేపల్లి గూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాసపైన పరుష పదజాలాలతో ఘాటుగా స్పందించారు. స్థానిక పోలీస్ ఐలాండ్‌వద్ద జరిగిన వికసిత్ భారత్ 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనపై ఇటీవల జరిగిన కార్యక్రమంలో

తరువాయి 2లో..

# ఏలూరు జిల్లాలో ఘనంగా యోగాంధ్ర

**మొదటిపేజి తరువాయి**

చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు,పెద్ద ఎత్తున విద్యార్థిని, విద్యార్థులు మహిళలు, యువత,వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మే, 21వ తేదీ నుండి జూన్, 21 వరకు జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు విజవంతంగా నిర్వహించుకున్నామన్నారు. ఇలాంటి మహత్తరమైన యోగా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన వారందరినీ కలెక్టర్ అభినందించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 5,617 ప్రాంతాలలో యోగా అభ్యాసన కార్యక్రమాలునిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రధాన వేదికగా ఏలూరు సిఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రాంగణంలోపెద్దఎత్తున కార్యక్రమం నిర్వహించుకున్నామన్నారు. దీంతోపాటు ఏలూరు నగరంలోని ఇండోర్‌స్టేడియం,అల్లూరి సీతారామరాజు స్టేడియంలల్లో నిర్వహించినయోగా కార్యక్రమాలకు మంచి స్పందన లభించిందన్నారు. ఈయోగా మాసోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో యోగా కార్యక్రమాల నిర్వహించుకున్నామన్నారు. జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో 9 లక్షల 59 వేల 635 మంది రిజిస్టర్ చేసుకున్నారన్నారు. వారందరినీ ఈ సందర్భంగా అభినందిస్తున్నామన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అందరి జీవన విధానంలో యోగా ఒక భాగం కావాలన్నారు. నేడు ప్రపంచానికి యోగా ఒక మార్గదర్శక శక్తిగా మారిందన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో నెలరోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు. ఈ రోజుగిన్నిస్ బుక్‌రికార్డ్ నెలకొల్పడంలో ముఖ్యమంత్రి అంకితభావానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్లకు పైగా యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారన్నారు. యోగా కార్యక్రమం ద్వారా మరోసారి ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచానికి ముఖ్యమంత్రి చాటిచెప్పారన్నారు. యోగా మూలంగా క్రమశిక్షణ నెలకొంటుందన్నారు. నెలరోజులపాటు నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములైన ఏలూరు ప్రజలకు జిల్లా యంత్రాంగానికి ఎమ్మెల్యే చంటి అభినందనలు తెలుపుతూ ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేసిఈ కార్యక్రమాలను విజయవంతం చేసారని అభినందించారు.

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పిలుపు మేరకు రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలను అనుసరించి నెలరోజులపాటు రాష్ట్ర, జిల్లా వ్యాప్గంగా ఒక ఉద్యమంగా యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించుకున్నామన్నారు. ఇది ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. యోగా ద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతీ ఒక్కరిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డా.ప్రసాదరావు, రాష్ట్ర ఎస్పీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, మునిసిపల్ కమీషనర్ భానుప్రతాప్, డీఈ ఓ వెంకటలక్ష్మమ్మ, సర్వశిక్షా అభియాన్ ఏ పి సి పంకజ్ కుమార్, ఆర్. ఎం.ఆర్., మేతర అజయ్, ఆయుష్ శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మి శారద, పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ‘ఏరా బాబు కేంద్ర మంత్రివి నీవు మాట్లాడే బాష మార్చుకో..

**మొదటిపేజి తరువాయి**

కేంద్ర మంత్రివర్మకొట్టు సత్యనారాయణను చిల్లరకొట్టు సత్యనారాయణగా మాట్లాడడం, ఒక సందర్భంలో కొట్టు ఎవరో తెలియదు అనడంపై మాజీమంత్రి కొట్టు సత్యనారాయణ శనివారం విలేకరుల సమావేశంలో ఘాటుగా స్పందించారు. ఏరా బాబు కేంద్ర మంత్రివి నీవు మాట్లాడే బాష మార్చుకో. కేంద్ర మంత్రి గా హుందా తనంగా మాట్లాడాలి. నా ఇంటి పేరు కొట్టు, నీవు అన్నట్టు చిల్లర కొట్టు కాదు, హెూల్సేల్ కొట్టు కాదు నేను జాతీయస్థాయిలో వ్యాపారాలు చేసినవాడిని, నీవు గాలిలో గెలిచినవాడివి. కౌన్సిలర్ స్థాయి నీది, మాటలు అదుపులో పెట్టుకో, నేను స్వయం కృషి తో రాజకీయ లో ఎదిగాను అన్నారు. తాడేపల్లిగూడెం లో 7సార్లు ఎమ్మెల్యే గా పోటీ చేశాను గుర్తుపెట్టుకో అని కొట్టు సూచించారు. నా రాజకీయ జీవితం ఎన్నో అటు పోట్లతో సాగింది. పబ్లిక్ మీటింగ్ లో నేను ఎవరో తెలియదు అన్నావు. మీ నాన్న కాలం చేస్తే స్వయంగా నేను మీకు ఫోన్ చేసి పరామర్శించాను అప్పుడే మర్చిపోయావా? నాకు 5 సంవత్సరాలు సమయం ఇచ్చినట్లే నీకు 5ఏళ్ళు ప్రజలు ఇస్తారు కాబట్టి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని వర్మకు సూచించారు. ఇదే సందర్భంలో స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పై కూడా విమర్శలు చేశారు. ఇప్పుడు శంకుస్థాపన చేస్తున్న వీరంపాలెం వంతెన, ఉప్పాకపాడు లైన్ రహదారి, కాలువల మరమ్మత్తులు ఇవన్నీ తాను పదవిలో ఉన్నప్పుడే శాంక్షన్ అయినవని, ఇప్పుడు పనులు మొదలు పెడుతున్నారని, అంతకుమించి ప్రజలకు చేస్తున్న మేలు ఏమీ లేదంటూ వ్యాఖ్యానించారు. పబ్లిక్ మీటింగులో తనను సన్నాసి అని పిలవడం సరికాదని, నోరు అదుపులో పెట్టుకొని వ్యవహరించాలంటూ, జగన్ పాలనపై ప్రశంసలు కురిపిస్తూ కొట్టు సత్యనారాయణ మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాత మంచి జరిగితే మేము అభినందిస్తాం. ప్రభుత్వ పథకాల సక్రమంగా అమలు అయ్యేలాగా పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి సంపత్తు పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ‘పశ్చిమ’లో పండుగ వాతావరణంలో యోగ వేడుకలు

**మొదటిపేజి తరువాయి**

రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు,వివిధశాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, వివిధ విద్యా సంస్థలకు చెందినవిద్యార్థిని, విద్యార్థులు సుమారు 8వేల మంది పాల్గొని విశాఖలో భారత ప్రధాని నరేంద్రమోడీ పాల్గొన్న యోగా కార్యక్రమాన్ని అనుసరిస్తూయోగా అభ్యసనాలు కొనసాగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆకాంక్షమేరకు ముఖ్యమంత్రి సూచన మేరకు గత నెలరోజులుగాజిల్లా వ్యాప్తంగాయోగఅభ్యసన కార్యక్రమాలు విజయవంతంగానిర్వహించుకోవడం జరిగింద న్నారు. ఈరోజు 8వేల మందితో పెద్ద ఎత్తున యోగ కార్యక్రమం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇప్పటివరకు నేర్చుకున్న యోగ అభ్యాసన నిలిపివేయకుండా ప్రతిరోజు యోగాభ్యాసం చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. నెలరోజులుపాటునిర్వహించినయోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేసినందుకుజిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు, జిల్లాఅధికారులు అందరూసమన్వయంతోపనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేసారని కితాబిచ్చారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా 4,835 లొకేషన్స్‌లో సుమారు 8 లక్షల మందితో విజయవంతంగా యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రతిరోజు యోగా చేయాలని, తద్వారా శారీరిక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కలిగి చదువుపై దృష్టి కేంద్రీకరించడానికి వీలవుతుం దన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యులు పాకా నారాయణ మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన భారతదేశం కోసం ప్రధాని నరేంద్ర మోడీ యోగాకుఅత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. . ప్రపంచంలో ఏ దేశంలోలేని యువత మన దేశంలో ఉన్నారని వారందరినీ ఆరోగ్యవంతులను చేయడం ద్వారా ఆరోగ్య భారత్ గా తీర్చిదిద్దాలనేదే మోడీ ఆశయం అన్నారు. ప్రపంచంలో ఈ రోజున 175 దేశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ప్రధానమంత్రి ఆశయం మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో యోగాంధ్రకార్యక్రమంలో భాగంగారాష్ట్రవ్యాప్తంగా యోగాభ్యాసన కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా పశ్చిమగోదావరి జిల్లాలో గతనెల రోజుల నుండి నిరంతరాయంగా యోగఅభ్యసన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్లను రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ అభినందించారు. అనంతరం గత నెల రోజులుగా గ్రామ, మండల, జిల్లాస్థాయిలో నిర్వహించిన యోగ పోటీల్లో జిల్లాస్థాయిలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కెఆర్‌ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, డ్వామ పీడీ డా. కే సి హెచ్ అప్పారావు, జిల్లా టూరిజం అధికారి ఎ.వి అప్పారావు, డీఈవో ఇ.నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## యోగా రికార్డులు కూటమి ప్రభుత్వ విజయాలకు సూచికలు

**మొదటిపేజి తరువాయి**

మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. యోగాంధ్ర విజయవంతం చేసేందుకు నెల రోజులపాటు అవిశ్రాంతంగా కృషి చేశారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ని ప్రధాని ప్రత్యేకంగా అభినందించడం,యంగ్ విజనరీ నారా లోకేష్ నాయకత్వ పటిమకు తిరుగులేని సాక్ష్యమని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఈ అద్భుత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ప్రధాని మోదీకి మంత్రి పార్థసారథి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విశాఖ కేంద్రంగా యోగాంధ్ర కార్యక్రమం అద్భుతం గా జరిగిందని, ప్రపంచ దేశాలు విశాఖవైపు చూసే విధంగా చరిత్రలో నిలిచేపోయేలా ఈ వేడుకలు జరగడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ వేడుకద్వారా యోగాంధ్ర గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించడం గర్వంగా ఉందన్నారు. యోగాడేకు ప్రజల నుంచి వచ్చిన స్పందన అద్భుతమని అన్నారు. సుమారు నెల రోజులను రాష్ట్రవ్యాప్తంగాయోంగాంధ్ర వేడుకలునిర్వహించామని అన్నారు. దీంట్లో భాగంగా 1.44 లక్షల మంది యోగా శిక్షకులకు శిక్షణ ఇచ్చి, 1.40 లక్షలకు పైగా ప్రాంతాల్లో 2.17 కోట్ల మందికి పైగా యోగాలో పాల్గొనడం కూడా విశేషం అన్నారు.

## ఏలూరులో పారిశుధ్య పరిస్థితులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం

**మొదటిపేజి తరువాయి**

ఈ సందర్భంగా నగరంలోని తమ్మిలేరు గట్లను కలెక్టర్ పరిశీలించారు. తమ్మిలేరు గట్లకు ఇరువైపులా కొబ్బరి బోండాల వ్యర్థాలు, హెూటల్స్ వ్యర్థాలతో అపరిశుభ్రంగా ఉండడంపై మునిసిపల్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపై చెత్తనువేసే కళ్యాణమండపాలయజమానులు,మార్కెట్లు, హెూటల్స్, రెస్టారెంట్లు, వాణిజ్య దుకాణాదారులు, ప్రజలకు నోటీసులు జారీ చేసి, పెనాల్టీలు విధించాలన్నారు. ఈ విషయాన్నీ ప్రతీ ప్రధాన కూడలిలో అందిరికీ తెలిసేలా బ్యానర్లు ఏర్పాటుచేయాలన్నారు. తాను నగరంలో పారిశుధ్య పరిస్థితులను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని,రోడ్లపై ఎక్కడైనా కనిపిస్తే సంబంధిత పారిశుధ్య సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు.

## ఇరవై నాలుగు గంటలుచాలు జగన్

**మొదటిపేజి తరువాయి**

రాష్ట్ర విప్.బొలిశెట్టి శ్రీనివాస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రూ 8 కోట్ల 88 లక్షల పిఎంజిఎస్‌వై నిధులలో వీరంపాలెం త్యాజంపూడి గ్రామాల మధ్య ఎర్రకాలువపై వంతెన నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, బీజేపీ ఇంచార్జి ఈతకోట తాతాజీ లు శనివారం భూమి పూజ చేసి ప్రారంభించారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం ఎర్ర కాలువ వంతెన కూలిపోయి దాదాపు 15 సంవత్సరాలు కావస్తున్న ఏ ఒక్క ప్రజా ప్రతినిధి పట్టించుకోలేదు, కూటమి ప్రభుత్వంఅధికారంలోకి రాగానే తాడేపల్లిగూడెం శాసనసభ్యులు ఎర్ర కాలువపై దృష్టి సాధించారు. రైతులకి మేలు చేసే విధంగా వంతెనని నిర్మాణానికి రూ 8 కోట్ల 88 లక్షల పిఎంజిఎస్ వై నిధులలో వీరంపాలెం, త్యాజంపూడి గ్రామాల మధ్య ఎర్రకాలువపై వంతెన నిర్మాణ పనులకు బొలిశెట్టి శ్రీనివాస్ భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టాలు పాలు చేసిన ఆంధ్ర రాష్ట్రాన్ని కేంద్రం నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహాయ సహకారాలతో చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రజలు రాజకీయ నాయకులకు కులం చూసి మతం చూసి ఓట్లు వేసి గెలిపించర ని అభివృద్ధిని చూసి గెలిపిస్తారని ఆయన అన్నారు. మీరు అభివృద్ధి చూపలేదు కనకే కూటమిని ప్రజలు ఎన్నుకున్నారని చెప్పారు. ఐదు సంవత్సరాల పాటు రైతుని మరిచిన జగన్ ప్రభుత్వం నేడు ప్రగల్బాలు పలకడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వ పాలనలో కాంట్రాక్టర్లు పనిచేసేందుకు భయపడే పరిస్థితి ఉందని చెప్పారు. ప్రజలు ఓడించి కుర్చీలు మడతపెట్టి మూలన కూర్చోబెట్టి బుద్ధి చెప్పినా ఇప్పటికీ రప్ప రప్ప లాడిస్తానంటున్న జగన్ కు మేము రప్ప రప్ప లడించాలంటే 24 గంటలు సరిపోతుందని, ఇకనైనా జగన్ రౌడీయిజం మాటలు మానుకోవాలని హెచ్చరించారు. తండ్రి హయాంలోనూ సీఎం హెూదాలోనూ లక్షల కోట్ల ప్రజాధనాన్ని దండుకున్న వ్యక్తి జగన్ అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని ప్రజలు తమపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించాలని, కావున వారి నమ్మకాన్ని వమ్ము చేయక పరిపాలన కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఆంజనేయులు, పైబడిన రఘు, పాలూరి వెంకటేశ్వరరావు కూటమి నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిరోజు కొంత సమయం యోగా కోసం కేటాయించాలి



మండల వ్యవసాయాధికారిణి పి.స్పందన

**పెనుగొండ,మేజర్‌న్యూస్**:స్థానిక కంబాల వారి వీధిలో గల భాష్యం పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తమ పాఠశాల విద్యార్థులందరూ యోగ వ్యాయామాలను సామూహికంగా నిర్వహించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్‌వి అప్పారావు తెలియజేశారు. ఈకార్యక్రమమునకు పెనుగొండ మండల వ్యవసాయాధికారిణి పి.స్పందన విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ "అంతర్జాతీయ యోగా దినోత్సవం" ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీన నిర్వహిస్తారని, అయితే ఈ ఏడాది అంతర్జాతీయ స్థాయిలో వైవిధ్యమైన రూపాల్లో రాజకీయ, సామాజిక వర్గాలు, సామూహిక గాయక సంఘాల వారు, ఒకరేమిటి బాలురు నుండి గోపాలుర వరకు అందరూ వీధి వీధినా సామూహికంగా అసాధారణ శ్రద్ధ చూపుతున్నారని, అందులకు గల కారణం భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల యొక్క చక్కని ఆరోగ్య సాధనకు మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా మానసిక శ్రేయస్సుకు శాంతికి ఉపయోగపడడం కోసం ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవమును ధ్యేయంగా తీసుకున్నట్లుగా తెలియజేశారు. అనంతరం యోగ వ్యాయామాలు జనులకు శారీరక, మానసిక శ్రేయస్సుకు ఎటువంటి ప్రయోజనాలు చేకూరుస్తాయే విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యాసామర్థ్యాలతో పాటుగా విద్యార్థుల్లో మానసిక-శారీరక సామర్థ్యాన్ని పెంచే క్రీడలు కరాటే యోగ లాంటి కార్యక్రమాల్లో విద్యార్థుల్ని భాగస్వాములు చేస్తూ, విద్యార్థుల అభిరుచి కనుగుణంగా ప్రోత్సహిస్తూ, పోటీలను నిర్వహిస్తూ, ఆయా రంగాలలో వారిని ప్రతిభావంతులుగా చేస్తున్న భాష్యం యాజమాన్యాన్ని ప్రశంసించారు. ప్రతిరోజు కొంత సమయం యోగా వ్యాయామాలకు కేటాయించాలని అందర్నీ కోరారు. అనంతరం నేను, నా పరిసరాల పరిశుభ్రత, యోగంధ్ర వృద్ధి కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానని అంటూ అందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భాష్యం వెస్ట్ జోన్ ఇన్చార్జ్ ఏ శ్రీమన్నారాయణ రెడ్డి, చాంప్స్ ఇంచార్జ్ రాణి రోజాజీ , ఉపాధ్యాయ- ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# యోగ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి





**పెదవేగి,మేజర్‌న్యూస్** : ప్రతి ఒక్కరికి జీవితంలో యోగఒక భాగం కావాలని సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ కరస్పాండెంట్ ఫాదర్ మోజెస్ అన్నారు.జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం సెయింట్ జోసెఫ్ దంత వైద్య కళాశాలలో యోగా కార్యక్రనూని నిర్వహించారు.ఈసందర్భంగాకళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ ఫాదర్ జిమోజెస్ మాట్లాడుతూఈ దయానందన జీవితంలో యోగ ప్రతి ఒక్కరికి అవసరం అని యోగా చేయడం వల్ల జరిగే ఉపయోగాలు వాటిఫలితాలు వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సులభమైన యోగా ఆసనాలు. ప్రాణాయామాలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు యోగా మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో అర్థం చేసుకున్నారు. అంతేకాక, రోజూ కొద్దిసేపు యోగా చేయాలనే ఉత్తజం కూడా అందరికీ కలిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్ స్లేవారాజు , అడ్మిన్ స్టేటర్ ఫాదర్ ఫిలిప్స్,హెచ్ఓడి డాక్టర్ ఎం సంధ్య,డాక్టర్ ఏ.అనురాధ, డాక్టర్ పావన సంధ్య డాక్టర్ ఎన్ చక్రపాణి,అందరికి అభినందలు తెలియజేస్తూ, యోగా గురించి మంచి మంటలు చెప్పారు. యోగా టీచర్ కె.శ్రీదేవి యోగా యొక్క ప్రాముఖ్యతను అందరికి వివరించి, ఆసనాలని చేయించారు. ప్రస్తుత సమాజంలో మనందరికి ఆరోగ్యంగా జీవించడానికి, మనస్సు, ప్రశాంతంగా ఉంచుకోవడానికి యోగాఎంతఅవసరమో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్ స్లేవారాజు , అడ్మిన్ స్టేటర్ ఫాదర్ ఫిలిప్స్ , హెచ్ ఓ డి డాక్టర్ ఎం సంధ్య,డాక్టర్ ఏ.అనురాధ, డాక్టర్ పావన సంధ్య డాక్టర్ ఎన్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో సాగు నీరందించాలి






**యలమంచిలి,మేజర్‌న్యూస్** :యలమంచిలి మండలానికి సకాలంలో సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు. ప్రతీ ఏటా జూన్ రెండవ వారంలో కూడా పంటపొ లాలకు , నీరంద లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. జూన్ మూడో వారంలో కూడా సాగునీరు అందకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువలకు సకాలంలో నీరు రాకపోవడం వలన నారుమడులు వేసేందుకు ఆలస్యం అవుతుందని రైతులుఅసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అలాగే గుమ్ములూరు నుంచి పెనుమర్రు వరకు మండలంలో అనేకచోట్ల రిటర్నింగ్ వాల్ నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గుమ్ములూరు వద్ద చించినాడ పంట కాలువకు పంట కాలువకు అడ్డం వేసి నీరు కాలువ నీరు నిలుపుదల చేశారు దీంతో కుమ్ములూరు నుంచి యలమంచిలి వరకు సాగు ఆగిపోయింది. సుమారు 9 గ్రామాలలో దాదాపు నాలుగు వేల ఎకరాలలో సాగు నిలిచిపోయింది. చెదురుమదురు వర్షాలు పడడంతో ఈ సమయంలో నీరిస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని రైతులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గ్రామీణ ప్రాంతాలలో నున్న మంచినీటి చెరువులలో నీరు అడుగంటి ఇంకి పోతుంది. దీంతో మంచినీటి కుళాయిల ద్వారా సరఫరా అయ్యేనీరు కలుషితంగా ఉంటుందని ప్రజల వాపోతున్నారు. అలాగే పంట పొలాల సాగుకు సంబంధించి జూన్ నెల ఆఖరి వరకు నెలాఖరు వరకు నారు నారుమడులు వేస్తే ఆగస్టులో ఊడుపులు పూర్తవ్వాలి . ఆగస్ట్ నెలలో నాట్లు వేస్తే అక్టోబర్, నవంబర్ నెలల్లో పంట పొలాలు కొత్త దశకు వస్తాయి ఆ సమయంలో అకాల వర్షాలు తుఫాన్లు,వరదలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. నీరు లేక నారుమడులు వేసేందుకు ఆలస్యం అవ్వడం వల్ల ఈ ఏడాది . పంట పొలాలన్నీ నీట మునగక తప్పదేమోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించే రైతుల కష్టాన్ని అర్థం చేసుకుని అధికారులు స్పందించి సకాలంలో సాగును అందించాలని రైతన్నలు కోరుతున్నారు.

## ఏడవ స్థానంలో నిలిచిన కలిదిండి హై స్కూల్ విద్యార్థులు



**కైకలూరు,మేజర్ న్యూస్**: నేషనల్ ఘట్కా ఛాంపియన్షిప్ పోటీలలో కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు జూన్ 12,13, 14, వ తారీకుల్లో తల్కటోరా స్టేడియం న్యూ ఢిల్లీలో జరిగినటువంటి నేషనల్ ఘట్కా అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన అండర్ -17 ఈ విభాగంలో 17 రాష్ట్రాల నుండి ఘట్కా క్రీడాకారులు పోటీ పడగా అందులో ఆంధ్రప్రదేశ్ తరుపున కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఏడవ స్థానంలో నిలిచి సర్టిఫికెట్స్ మరియి మెమెంటోను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ సాన వెంకట రామారావు, మీనా సరస్వతి మరియు అకాడమిక్ డైరెక్టర్ జాస్తి శైలజ మరియు స్కూల్ ప్రిన్సిపల్ కేజే పాండురంగ రావు ఈ విజయానికి కారణమైన కోచ్ అందుగల మధుబాబు ని మరియు పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.

## ముదినేపల్లిలో ఘనంగా రెవిన్యూ డే






**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్** : ముదినేపల్లి రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ డేను తాహసిల్దార్ ఎస్.కె లతీఫ్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ పథకాలు పొందకపోవడానికి జాయిన్ ఎల్పీఎంల వల్ల వచ్చిన సమస్య పై తాహసిల్దార్ దృష్టికి లబ్ధిదారులు తెచ్చారు. ఇందుకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ విఆర్వోలు చిట్టూరి నాంచారయ్య , టి బసవ రత్నం లను చాలువాలతో సత్కరించారు. ఆర్ఐ రాజశేఖర్,డిటి పవన్ కుమార్, వీఆర్వోలు , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగతో శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణ

ఎస్ఎస్‌సి డైరెక్టర్ రెవ. ఫాదర్ టి.ఇమ్మానుయేల్





**పెదవేగి,మేజర్‌న్యూస్**: స్థానిక విజయరాయి గ్రామంలో ఏలూరు ఆర్ సి ఎం మేత్రాసన పీఠాధిపతులు పొలిమేర జయరావు తండ్రి ఆశీస్సులతో మేత్రాసన ఛాన్సిలర్, సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్, జ్యూడిషల్ వికార్ రెవరెండ్. ఫాదర్. టి ఇమ్మానుయేలు సారథ్యంలో యోగాంధ్ర 11 వ జాతీయ యోగ దినోత్సవము పురస్కరించుకొని ఉచిత ఉపాధి శిక్షణ పొందుతున్న విద్యార్థినిలతో పాటు గంటసేపు యోగాసానాలను చేశారు.వారికి యోగ ప్రాముఖ్యతను, ఆరోగ్య సంరక్షణ విషయాలను తెలియచేసారు. అదేవిధంగా విద్యార్థులు తమ విద్యార్థి దశలో ఇలాంటి యోగ అలవాటు చేసుకోవడం వలన మానసిక,వ్యక్తిగత ఎదుగుదలకు చాలా ముఖ్యమని ఫాదర్ ఇమ్మానియేల్ సూచించారు. డా. ఎన్. కృపానందం మాట్లాడుతూ ఎంతో మంది మునీశ్వరులు మనసు కేంద్రీకృత ఆచరణతో ఆత్మ జ్ఞాన వరములు సాధించిన ఈ యోగ మానసిక వత్తిడిని నిర్మూలించడానికి చాలా ఉపయోగపడుతుందని తెలియచేసారు.అలాగే జయశాల్ ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ ఎన్. వీరాస్వామీ మాట్లాడుతూ ఇలాంటి చక్కటి కార్యక్రమాలకు ప్రోత్సాహస్తూ విద్యార్థులను భాగస్థులుగా నడిపిస్తున్న ఫాదర్ ఇమ్మానుయేల్ కి ధన్యవాదములు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన విద్యార్థులు మాట్లాడుతూ మనమందరం ఆరోగ్యంగా జీవించాలి ప్రతి ఒక్క మహిళ వ్యక్తిగత ఆరోగ్య సమస్యలను యోగ ద్వారా ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు.

# యోగ ఆరోగ్యానికి తారక మంత్రం





ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్

**కైకలూరు, మేజర్‌న్యూస్:**అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమములో భాగంగా ముందుగా ప్రజలందరికీ యోగా శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని నరేంద్ర మోడీ సీఎం చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రపంచ రికార్డు సృష్టించేలా యోగ దినోత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషకరమని హర్ష వ్యక్తం చేశారు. కైకలూరు మండలం ఆటపాక గ్రామం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు వందలాదిమంది విద్యార్థులతో కలిసి యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని యోగా చేసిన శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు భారతదేశం యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ అని, ప్రపంచంలోని 180 దేశాల్లో ప్రజలు యోగ సాధన చేస్తుండటం ప్రతి భారతీయుడు గర్వపడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు చేసిన ఏర్పాటులు పట్ల ప్రపంచ దేశాలు సైతం భారతదేశ వైపే చూశాయని అన్నారు. గిన్నిస్ బుక్ రికార్డు లక్ష్యంగా యోగ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించటం రాష్ట్రానికి గర్వకారణమని, ప్రపంచ దేశాలకు యోగ ప్రాముఖ్యతను తెలియజేసిన ఘనత ప్రధానికే దక్కిందన్నారు. యోగ మన జీవితంలో ఒక భాగం కావాలి అని, వయసుతో ప్రమేయం లేకుండా ప్రతి ఒక్కరు రోజు కొద్ది సమయమైన యోగా చెయ్యాలని అన్నారు. ఉదయం యోగా చెయ్యటం వలన మనకు వున్న టెన్షన్ తగ్గి మెదడు చురుకుగా పనిచేస్తది మెదడుకి ప్రశాంతంగా ఉంటాది అని తెలిపారు. ప్రతి ఒక్కరు రోజు యోగా చేసి ప్రశాంతంగా, ఆరోగ్యంగా జీవించాలి అని అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ప్రపంచంలో క్రమశిక్షణ సృజనాత్మకత వంటి అంశాలు పెంచుకోవడం చాలా అవసరం అని దీనికి యోగ ఓ శక్తివంత మైన సాధనగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖలా అధికారులు, పలు పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదకారి యోగా





**పెనుమంట్ర,మేజర్‌న్యూస్:**ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని, తద్వారా దేశ ప్రగతి సాధించగలమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.సూర్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ ఏలూరు వారి ఆదేశాల మేరకు నవజ్యోతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెనుగొండ లోని రెడ్డి కళ్యాణ మండపం నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన వాసవి విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్. పల్లయ్య మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం థీమ్ "యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్" అనేది ప్రపంచ శాంతికి శుభ సూచకమని అన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి పి.రామకృష్ణ మాట్లాడుతూ యోగా మన ప్రాచీన సంప్రదాయం నుండి వచ్చిన ఒక అమూల్యమైన గొప్ప వరమని" అన్నారు. తదనంతరం మండల వ్యవసాయ అధికారి పీ. స్పందన మాట్లాడుతూ ప్రతినిత్యం యోగా సాధన చేయడం ద్వారా శారీరక రుగ్మతలు, మానసిక ఒత్తిడిల నుండి విముక్తి పొందవచ్చునని తెలిపారు. ప్రధాన వక్తగా విచ్చేసిన తణుకు మాజీ మున్సిపల్ చైర్మన్ డా. ముళ్ళపూడి రేణుక ప్రసంగిస్తూ యోగా అనేది మన మనస్సును, ఆత్మను, శరీరాన్ని ఏకం చేసే మహోన్నత సాధనమని, మనిషి వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో సహకరిస్తుందని తెలియజేశారు.ప్రతినిత్యము యోగాను అభ్యసించి ఆరోగ్యము కాపాడుకోవాలని వారుకోరారు.చివరగా, పతంజలి యోగసాధకులు పీర్వేర్ల సంజయ్, దంపనబోయిన మోహనకృష్ణ ప్రతి ఒక్కరి చేత ప్రోటోకాల్ యోగాను, ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో వాసవి విజ్ఞాన్ జూనియర్ కళాశాల ఏవో యు.మధు, డొక్కా సీతమ్మ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ సీఈఓ డి. రామ్మోహన్ రావు, నవజ్యోతి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు చింతాకుల గోపాలకృష్ణ, సానబోయిన ఉర్దన్య, దొడ్డిపట్ల నాగూరు. వాసవి విజ్ఞాన్ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడీ ఆశీర్వాదం, బాబు అనుభవం, పవన్ దౌత్యంతో రాష్ట్ర అభివృద్ధి



పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టే ధోరణిలో రప్ప రప్ప మాటలు జగన్ మానుకోవాలి

ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, డబుల్ ఇంజన్ సర్కార్ హయాంలో నరేంద్ర మోడీ ఆశీర్వాదం, చంద్రబాబు నాయుడు అనుభవం, పవన్ కళ్యాణ్ దౌత్యం కలగలిపి రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం బంగారు గూడెం గ్రామంలో జలజీవన నిధుల్లో భాగంగా రూ. 35,58 లక్షల వ్యయంతో వాటర్ ట్యాంక్ కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ ఈతకోట తాతాజీ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రజలు పాత్రధారులుగా ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకునే విధంగా అభివృద్ధి కొనసాగుతుందని తెలిపారు. పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టే ధోరణిలో రప్ప రప్ప మాటలు జగన్ మానుకోవాలని అన్నారు. సమాజంలో సంస్కారవంతమైన మాటలు పలకాలని మాజీ ముఖ్యమంత్రిగా గౌరవం నిలుపుకోవాలని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా ప్రసాద్, పరిమి రవికుమార్, పుల్లా బాబి, ముత్యాల ఆంజనేయులు,మట్టారామకృష్ణ,పాలూరి వెంకటేశ్వరరావు, మైలవరపు రాజేంద్రప్రసాద్, పైబోయిన రఘు, కేతిరెడ్డి రాంబాబు, బుర్ర వెంకటేశ్వరరావు, తాడిపల్లి సత్యనారాయణ, బుర్ల రాము, సమయం మంతుల కాశి, పసుమర్తి రామ్ లక్ష్మణ్ బ్రదర్ గ్రామస్తులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు గ్రామస్తులు.

# యోగాతోనే ఆరోగ్యం

ప్రభుత్వ విప్ నాయకర్, ఆర్డిఓ దాసిరాజు





**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** యోగా చేయటం వల్లశరీరంలోఉన్న రుగ్మత లు తగ్గి ఆరోగ్యంగా ఉండవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ విప్‌బొమ్మిడి నాయకర్, ఆర్డిఓ దాసిరాజులు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక వైయన్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వారుముఖ్యఅతిదులుగా పాల్గొన్నారు. పట్టణం లోని బిజివిఎస్ మహిళ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో యోగా గురువు జక్కం బాబ్జి పాల్గొన్నారు. ఎన్సిసి నేవెల్ యూనిట్, కృపా కమల్ ఐటిఐ, సబ్ రిజిస్టార్ కార్యాలయంలో యోగా డే నిర్వహించారు. ఐయల్ టిసిలో జరిగిన కార్యక్రమంలో కలవకలను నాగ తులసి రావు పాల్గొన్నారు. వైయస్ పాలెం లో జరిగిన కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, సర్పంచ్ నాగ ముత్యమాంబ, బాబులు పాల్గొన్నారు. సరిపల్లి లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు, డి ఎల్ డి ఓ రాణి, సర్పంచ్ ఈదా సురేష్ బాబు, కార్యదర్శి మోహన్ రావు, పంచాయతీల విస్తరణాధికారి నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు. స్థానిక సబ్ జైలు లో జరిగిన కార్యక్రమంలో రూరల్ సి ఐ దుర్గాప్రసాద్, జైలర్ అప్పారావు లు పాల్గొన్నారు. గొంది లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ అంజిబాబు, ఎర్రంశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# పార్టీని మరింత బలోపేతం చేయాలి

వైసీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** నియోజక వర్గంలో వైసిపి పార్టీని మరింత బలోపేతం చేయాలని, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో వైఫల్యాలను ప్రజలకు తెలియ జేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, గత వైసీపీ ప్రభుత్వంలో అమలు జరిపిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరటం లేదన్నారు. వీటన్నింటి పైన మన పార్టీ తరపున ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# యోగ జీవితంలో భాగం కావాలి

– టీడీపీ మహిళ నేత గొల్లు దుర్గాదేవి



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** సమాజంలోని ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగస్వామ్యం కావాలని తెలుగు మహిళ నాయకురాలు, ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యురాలు, మాజీ కౌన్సిలర్ గొల్లు దుర్గాదేవి పిలుపునిచ్చారు. పురపాలక సంఘం, 16వ సచివాలయం ఆధ్వర్యంలో విక్టోరియా పురమందిరంలో నిర్వహిం చిన అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు అనేక దేశాలు అంతర్జాతీయ యోగ దినోత్సవాని ఘనంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. యోగ అనేది కేవలము వ్యాయామము కాదు. యోగాతోక్రమశిక్షణ,ఏకాగ్రత పెరుగుతుంది యోగా చేయడానికి చిన్న పెద్ద అనే వయసు తేడా లేదని ప్రతి ఒక్కరు తమ జీవితంలో యోగానుభాగంచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విక్టోరియా పురమందిరం లోని బాస్కెట్ బాల్ ల కోచ్‌లు, బాస్కెట్ బాల్ ఆటగాళ్లు, డ్వాక్రా గ్రూపు మహిళలు, 16 వ సచివాలయం సిబ్బంది పాల్గొని యోగ ప్రదర్శన చేశారు.

# నూజివీడు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా యోగ వేడుకలు



నూజివీడు, మేజర్‌న్యూస్ : నూజివీడు పట్టణ బిజెపి అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం నూజివీడు పట్టణంలోని శ్రీ గురుదత్త యోగ విద్యాలయంలో జరిగిన ఈ వేడుకలలో భాగంగా ప్రిన్సిపాల్ ఆచార్య తల్లాప్రగఢ కుమార్ నేతృత్వంలో బిజెపి శ్రేణులు, విద్యాలయ విద్యార్థులతో కలిసి యోగ సాధన, అభ్యాసనాలు వేశారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి మాట్లాడుతూ యోగ విద్యవలన శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసంతో పాటు వ్యక్తిలోని సృజనాత్మకత శక్తిని పెంపొందిస్తుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కృషి వలన భారతీయతకు చిహ్నంగా నిలిచిన యోగ విద్య విశ్వవ్యాప్తి చెందిందని పేర్కొన్నారు. ప్రపంచదేశాలు ఈ రోజు యోగ విద్యను అభ్యసిస్తున్నాయని తెలిపారు. సాక్షాత్తు ప్రధాని మోదీ సమక్షంలో యోగాంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రపంచ రికార్డు నెలకొల్పటం ఆంధ్రప్రదేశ్ కే గర్వకారణమని మల్లెపూడి నాగరాణి అన్నారు. ఈ సందర్భంగా యోగ విద్యాలయం ప్రిన్సిపాల్ కుమార్, కళ్యాణి దంపతులను నాగరాణి, పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎం. రాజశేఖర్, మాటూరి ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకురాలు శివరాజు వసుంధరదేవి, జిల్లా కార్యదర్శి మాగంటి వాసు,అనమాల నాగేశ్వరరావు, రాజేంద్ర ప్రసాద్,పార్టీ ప్రధాన కార్యదర్శులు దోసపాటి మల్లిఖార్జున జగదీష్, దద్దనాల రవికిశోర్, షేక్ బాజీమా,పార్టీ నాయకులు నక్కా నాగ శివ,శేషగిరిరావు, సత్యనారాయణాచారి,తిరువూరు గంగాధర్,షేక్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# గుణ్ణంపల్లి హైస్కూల్‌లో యోగా దినోత్సవం





**ద్వారకతిరుమల, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గుణ్ణంపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్ ప్లస్ లో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ డి.వరప్రకాశం ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు ఉదయం 6 గంటలకు పాఠశాలకు చేరుకొని ఫిజికల్ డైరెక్టర్ శ్రీ మల్లయ్య పర్యవేక్షణలో విద్యార్థులు ఉపాధ్యాయులు యోగాసనాలు వేశారు. తదనంతరం హెచ్ఎం "యోగవిద్య" యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రస్తుత కాలంలో యోగా ద్వారా ఒత్తిడిని జయించడమే కాకుండా,మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యం పొందవచ్చని అందుకే ప్రధాని మోడి దేశమంతా ఈ కార్యక్రమం చేపట్టారని మనం కూడా ప్రతిరోజు ఉదయం అరగంట యోగా ద్వారా ఆరోగ్యం పొంది యోగాంధ్ర ద్వారా ఆరోగ్యాంధ్రప్రదేశ్ ని నిర్మించాలని కోరారు. అనంతరం పాఠశాలలో "స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర "కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయ, విద్యార్థుల భాగస్వామ్యంతో పాఠశాల ఆవరణం, తరగతి గదులు శుభ్రం చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు కళాశాల సిబ్బంది గ్రామ పెద్దలు అబ్బులు రెడ్డి,కాశీ విశ్వనాథం, సంక్రాంతి శ్రీను,ఎస్ఎంసి చైర్మన్ గోకర్ణేశ్వరరావు మరియు సచివాల సిబ్బంది పాల్గొని ఈ యోగాంధ్ర మరియు స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చేపలు వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతు

**చింతలపూడి, మేజర్‌న్యూస్** : చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టులో చేపలు వేటకు వెళ్లి చింతలపూడి నగర పంచాయతీలో చార్లెస్ నగర్‌కి చెందిన గడ్డం శాంత్ కుమార్ (29) అనే యువకుడు గల్లంతయ్యాడు. ఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపడుతున్న సబ్ ఇన్స్పెక్టర్ కె .సతీష్ కుమార్, ఫైర్ సిబ్బంది.

## విద్యార్థులు బాల్యం నుంచే క్రమశిక్షణ

# అలవర్చుకోవాలి



**కైకలూరు, మేజర్‌న్యూస్** : ఈ రోజు యెగా దినోత్సవం సందర్భముగా కైకలూరు మండలం గోపవరం మోడల్ ప్రైమరీ పాఠశాలనందు పాఠశాల ఉపాధ్యాయుల వితరణతో పాఠశాల యందు విద్యనభ్యసించు 50 మంది విద్యార్థులకు గ్రామ సర్పంచ్ ఉలిసి వసంత కుమారి చేతులమీదుగా నోటు పుస్తకాలు, పెన్నులు,పెన్సిల్స్, అందజేయడం జరిగినది, ఈ సందర్భముగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే క్రమశిక్షణ అలవరచుకోవాలని గ్రామానికి మంచి పేరు తేవాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే విద్య పట్టుదలతో శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దానం ప్రసాదు, ఉపాధ్యాయులు పళ్ళెం శాంతి, సిహెచ్ ఫణికుమార్, దండే .బెనర్జీ ,సెక్రెటరీ లక్ష్మి పాల్గొని విద్యార్థులకు నూతన విద్యా సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలకు అసౌకర్యంగా విద్యుత్ సబ్ స్టేషన్‌కు వెళ్లే రహదారి





**ఇరగవరం,మేజర్‌న్యూస్** : మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్ కు వెళ్లే మార్గం ప్రజలకు అసౌకర్యంగా మారింది ఈ సబ్ స్టేషన్ దమ్మెన్ను లంకలకోడేరు మార్గమధ్యలో ఇరగవరం పోలీస్ స్టేషన్ ఎదురుగ ఉంది. సబ్ స్టేషనకి వెళ్ళడానికి ముందు కాలువ మరమ్మత్తులు పనులు చేయదని దారి తీసివేశారు. ఆ దారిని తీసివేసి సుమారు 2సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు పట్టించుకున్న నాథుడే లేదని పలువురు వాపోతున్నారు. దీనికితోడు పంచాయతీ కుళాయి పైపులైన్ కనెక్షన్ వద్ద నీరు పొంగిపొర్లి దారి అధ్వన్న స్థితిలో ఉండి ఏదైనా అవసరమై సభ్యులు స్టేషనకి వెళ్లాలంటే ఇబ్బందిపడే పరిస్థితి నెలకొంది అధికారులు, ప్రజాప్రతినిధులు దీనిపై దృష్టి సారించి మరమ్మతులు పూర్తిచేయాలనీ పలువురు కోరుతున్నారు.

# అధికారుల సమన్వయంతో అభివృద్ధి చేద్దాం

## ఎంపీపీ కోర్స పోచమ్మ





**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్:** మండల సర్వసభ్య సమావేశాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఎంపీపీ కోర్స పోచమ్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండలంలో జరిగిన అభివృద్ధి పై అధికారులు వారి వారి శాఖలలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమంపై వివరాలను వెల్లడించారు. చేపట్టబోయే అభివృద్ధిపై ప్రణాళికలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కోర్స పోచమ్మ, జడ్పిటిసి మల్లం వసంతరావు మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి సుపరిపాలన దిశగా అడుగులు వేద్దామంటూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నిఖిల్ మధు చరణ్, తాసిల్దార్ ఉదయ్, కో ఆప్షన్ మెంబర్ బూరుగు ప్రేమ్ కుమార్, వైస్ ఎంపీపీ ఉప్పల లలిత కుమారి, ఎంపీటీసీ లు నాలి శ్రీనివాస్, సున్నం సురేష్, సర్పంచ్ లు సున్నం వరలక్ష్మి కోర్స వెంకటలక్ష్మి అధికారులు పాల్గొన్నారు.

# ఇరగవరం మండలం నుండి యోగలో పాల్గొన్న 18,718 మంది





**ఇరగవరం మేజర్‌న్యూస్** :11వ యోగా దినోత్సవంలో 18,718 మంది యోగలో పాల్గొన్నారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి చెప్పారు. 21గ్రామాల్లో ఏర్పాటుచేసిన యోగా కార్యక్రమంలో అధికసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారిలో తూర్పు విప్పారు కు చెందిన దొండముడి భవిష్య జిల్లాస్థాయిలో రెండొవస్థానం సాధించినట్లు చెప్పారు. యోగలో విశేష ప్రతిభ కనపర్చిన చిన్నారి భవిష్యకి రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జ్ఞాపికని అందజేశారు. ఉత్తమ ప్రతిభను కనబర్చి విజేతగా నిలిచినచిన్నారి భవిష్యను మండల, గ్రామ కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అభినందించారు.

# శారీరక, మానసిక ప్రశాంతతకు యోగ దోహదం



**ఐటీడీఏ పీవో శ్రీరాములు, కరాటం రాంబాబు**

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** శారీరక, మానసిక, ప్రశాంతతకు యోగ ఉపకరిస్తుందని యోగ సాధన చేయడం ద్వారా పలు రుగ్మతలను అదుపులో ఉంచుకోవచ్చని ఐటీడీఏ పీవో శ్రీరాములు నాయక్ అన్నారు. మండలంలోని కోట రామచంద్రపురం ఐటీడీఏ వద్ద అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ శ్రీరాములు నాయక్ మాట్లాడుతూ దైనందిని జీవితంలో ఎంతో ఉపయోగకరమైన యోగాను భావితరాలకు అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నిత్యం యోగ సాధన చేయడం ద్వారా పని ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. ప్రస్తుత బిజీ ప్రపంచంలో యోగాను భాగంగా చేసుకోవటం అత్యవసరమని అయన పేర్కొన్నారు. అనంతరం మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు మాట్లాడుతూ నిత్యం యోగాసనాలు చేయడం వల్ల ఆరోగ్యం కాపాడుకోవచ్చని ఎప్పుడు ఉత్సాహంగా ఉండవచ్చని పేర్కొన్నారు. ప్రపంచం మొత్తం మన రాష్ట్రం వైపు చూసేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కిందని ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరు కావడం సంతోషకరమన్నారు. మోడీ చేసిన కృషి వల్ల ప్రపంచంలో అన్ని దేశాల్లో యోగా సాధన చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీవిద్య,ఏఎంఓ శిరమయ్య తదితరులు ఉన్నారు.

# దేశంలో కోకో,పామాయిల్ పంటలకు ఏలూరు జిల్లా మొదటిస్థానం





### మిగతా పంటలు కూడా అదే స్థానంలో ఉండేలా కృషి చేయాలి
### రైతులకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే జిల్లా యంత్రాంగం స్పందిస్తుంది

**పెదవేగి,మేజర్‌న్యూస్:** జిల్లాలో రైతులకు ఏ చిన్న సమస్య వచ్చినా జిల్లా యంత్రాంగం వెంటనే స్పందిస్తుందని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి రైతులకు భరోసానిచ్చారు.శనివారం పెదవేగి మండలం కొండలరావుపాలెం రైతు రంగోల పాండురంగారావు కోకో కొనుగోలు ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేసి, కోకో బస్తాలను స్వయంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి కాటా వేసి తూకాన్ని పరిశీలించారు.రైతులతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పామాయిల్,కోకో పంటలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి గత నెల 26 వ తేదీన జిల్లాలో పర్యటనలో హామీలో భాగంగా కోకో రైతులకు ఒక కేజీ అదనంగా 50 రూపాయలు కలిపి సబ్సిడీగా అందజేస్తున్నామన్నారు. అప్పటికి జిల్లాలో కోకో 1800 టన్నులు ఉండగా ఈరోజు వరకు 1250 టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు.ఈనెల 30వ తేదీ నాటికి మిగతా 550 టన్నులు కూడా కొనుగోలు చేస్తామని రైతులకు భరోసానిచ్చారు. ఇప్పటి వరకు కొబ్బరి తోటలోనే కోకో సాగు ఉండేదని,ఇకనుండి పామాయిల్ తోటలో కూడా కోకో పండించేలా ప్రమోట్ చేస్తున్నామని అన్నారు. చిన్న రైతులకు కోకో ఎండ పెట్టుకోవడానికి టార్పాలిన్లు, సిమెంటు ప్లాటు ఫారమ్ లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

పెద్ద రైతులకు,రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ఫాలీ డ్రైయర్స్ ఏర్పాటు కూడా హామీ ఇచ్చారు. నాణ్యతా ప్రమాణాలపై రైతులు ప్రత్యేక దృష్టి పెడితే, ప్రైవేటు ఏజెన్సీలు కూడా కొనుగోలు చేయుటకు ముందుకు వస్తాయన్నారు. నాణ్యమైన పంట పండించు కునుటకు రైతులకు కావలసిన సకల సౌకర్యాలను ప్రభుత్వపరంగా కల్పిస్తామని అన్నారు. రైతులకు కావలసిన సౌకర్యాలు రైతు సేవా కేంద్రాలలో తప్పక నమోదు చేసుకోవాలని, వెనువెంటనే కావలసిన సౌకర్యాలను కల్పిస్తామన్నారు. దేశంలో కోకో,పామాయిల్ పంటలు మన జిల్లాలో మొదటి స్థానంలో ఉందని, మిగతా పంటలు కూడా అదే స్థానంలో నిలిచేలా సంబంధిత అధికారులు, రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి యస్.రామ్మోహన్, మండల ఉద్యానవన శాఖ అధికారి యం.రత్నమాల, పంచాయతీ కార్యదర్శి సి.హెచ్.లక్ష్మి, గ్రామ సచివాలయం సిబ్బంది, కంపెనీ ప్రతినిధులు,కోకో రైతులు,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే యోగాపై దృష్టి సారించాలి..ఆర్డిఓ దాసిరాజు

**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్:** ప్రస్తుత రోజుల్లో చిన్న వయసులోనే చాలామంది అనారోగ్యాలకు గురవుతున్నారని, వాయు, నీటి కాలుష్యం, ఆహారపు అలవాట్లు అనారోగ్యాలకు గురి చేస్తున్నాయని ఆరోగ్యంగా ఉండటం కోసం ప్రతిరోజు కొంత సమయాన్ని యోగాకు కేటాయించాలని ఆర్డిఓ దాసిరాజు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన



కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమం లో కోట్లాదిమంది పాల్గొంటున్నారని అన్నారు. విద్యార్థులతో కలిసి యోగా చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ కేవీ సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర జెండా ప్రజల పక్షం..పేదలంటే అలుసా...?

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య




**ఏలూరు,మేజర్‌న్యూస్** : సిపిఐ సారధ్యంలో ఎర్రజెండా ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ పేర్కొన్నారు.పార్టీఏలూరు ఏరియా 6వ మహాసభలు నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్‌కార్యాలయం వద్ద మారిన వెంకట్రావునగర్‌లో చింతపల్లి దాలి నాయుడు ప్రాంగణంలో జరిగాయి.తొలుత సిపిఐ ఏలూరు జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనము వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ సిపిఐ జెండాను ఆవిష్కరించారు.అనంతరం సిపిఐ కార్యాలయం వద్ద నుండి పవర్ పేట రైల్వే స్టేషన్,కెనాల్ రోడ్డు మీదుగా నగర మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు భారీగా ర్యాలీ కొనసాగింది. 100 అడుగుల జెండాతో మహిళలు ఆద్యంతం నినాదాలు చేసుకుంటూ ర్యాలీ లో పాల్గొన్నారు. అనంతరం ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ అధ్యక్షతన జరిగిన మహాసభలో ప్రభాకర్ మాట్లాడుతూ యోగా కార్యక్రమానికి తాము వ్యతిరేకం కాదని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగ పేరుతో ప్రజా సమస్యలు గాలికి వదిలేసారని విమర్శించారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ వాతావరణం నెలకొందని, సిపిఐ మాత్రం ప్రశాంత వాతావరణము ఉండటం కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు.. శతకోటీశ్వరుల సంఖ్య పెరుగుతుందని, పేదవాడు పేదవాడిగానే మిగిలిపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ గత ఎన్నికల సందర్భంగా రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని,ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాల కల్పన చేస్తానని బూటకపు వాగ్దానాలు చేసి ఉద్యోగాల కల్పన లేకపోగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ పేరుతో ఉన్న ఉద్యోగాలు ఊడబెరికిన ఘనుడు మోడీ అని విమర్శించారు.రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరాలు వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ వంద సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో పేద ప్రజలకు అనేక విజయాలు సాధించి పెట్టిన చరిత్ర ఉందన్నారు. ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ దేశవ్యాప్తంగా మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతుందని పేర్కొన్నారు. నగరంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన టిడ్కో ఇళ్ళు శిథిలావస్థకు చేరుకున్నాయని అన్నారు. ఏఐటియుసి నగర అధ్యక్షులు కె. కృష్ణమాచార్యులు,ఆటోనగర్ అధ్యక్షులు అరుణతార నాగేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

# పట్టిసీమ సుదర్శన కళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు



**పోలవరం,మేజర్‌న్యూస్:** పట్టిసీమ సుదర్శన కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలవరం తాళ్లపూడి గోపాలపురం మండలాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో కాలినడకన వచ్చి పూజలు నిర్వహిం చారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీదేవి భూదేవి గరుత్మంతుడు పంచముఖ ఆంజనేయుడు శ్రీకృష్ణుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయ కమిటీ మహిళలు పులిహోర చక్కర పొంగలి ప్రసాదాలు వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శంకరమంచి వెంకటరామ శర్మ మాట్లాడుతూ ఆలయంలో ప్రతి శనివారం వెంకటేశ్వర స్వామి కళ్యాణాలు విధిగా నిర్వహించనున్నట్లు తెలిపారు. నూతన గూడెంశ్రీదత్త వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు సామూహిక వెంకటేశ్వర స్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులుర్యాలీచంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి శనివారం దత్త వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి వ్రతాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పాత పోలవరం అలివేలుమంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో బోడిగూడెం వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### ఐటీడీఏ పీవో శ్రీరాములు నాయక్



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఐటీడీఏ పీవో శ్రీరాముల నాయక్ తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని మండలంలోని కోటరామచంద్రపురం ఐటీడీఏ వద్ద శనివారం నిర్వహించారు. ఐటీడీఏ ఆవరణలోఐటీడీఏ పీవోశ్రీరాములునాయక్ మొక్కలు నాటారు. అనంతరం శ్రీరాములు నాయక్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలనిఆయనసూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీవిద్య, మేనేజర్ ప్రకాష్, వైటిసి మేనేజర్ ఇశ్రాయేలు తదితరులు ఉన్నారు.

# పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించడం ఆనందంగా ఉంది

### ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోపీ మూర్తి



**యలమంచిలి,మేజర్‌న్యూస్:** పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించడం ఎంతో అందంగా ఉందని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోపి మూర్తి అన్నారు. మండలంలోని నార్ని మెరక పంచాయతీ పరిధిలోని గమళ్లపేటలో 70 మంది పేద విద్యార్థులకు విద్యా సామాగ్రిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోపి మూర్తి వితరణ చేశారు.ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో యుటి ఎఫ్ జిల్లా కోశాధికారి పోలిశెట్టి క్రాంతి కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.ఎస్ విజయరామరాజు మాట్లాడుతూ గత 18 ఏళు ్లగా గ్రామంలో పదవ తరగతిలోపు విద్యార్థులకుపెన్నులు,పెన్సిల్లు నోటు పుస్తకాలు ఇతర విద్యాసామాగ్రిని గోపి మూర్తి అందించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వలవల విష్ణు బాలాజీ, యుటిఎఫ్ మండల అధ్యక్షులు జి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిపి.రామ్మూర్తి నాయుడు కోశాధికారి వి సందీప్ కుమార్, ఆఫీస్ బేరర్ జె.ఆర్.వి నాగేశ్వరరావు, పిబాపి రాజు తదితరులు పాల్గొన్నారు.